ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY




తూర్పుగోదావరి
16+4
శనివారం 19 జనవరి 2019

# సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీగా ఆమోదం

**జేఎన్టీయూకే, జనవరి 18:** పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు బి.జయలక్ష్మి, వి.శిరీష, జె.సునీల్ సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు తెలిపారు. జయలక్ష్మి, శిరీషలకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, జె.సునీల్‌కు ఫార్మసీ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డులు లభించాయన్నారు. జయలక్ష్మి ప్రస్తుతం విశాఖపట్నం మధురవాడలోని జీవీపీ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, శిరీష హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను, సునీల్ హైదరాబాద్‌లోని గీతాంజలి ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు.